విద్యుత్ బిల్లులపై ప్రతిపక్షాల అసత్య ప్రచారం

- ఏకాంబరకుప్పంలో వై ఏపీ నీడ్స్ జగన్
- మంత్రి ఆర్కేరోజా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆర్కేరోజా

నగరి : నేత కార్మికుల విద్యుత్ బిల్లులు పెరిగాయని ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తూ ఓటు రాజకీయం చేస్తున్నాయని మంత్రి ఆర్కే రోజా ఆరోపించారు. ఆమె శుక్రవారం శుక్రవారం నగరి మున్సిపాలిటీ ఏకాంబరకుప్పం సౌత్ సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ నేత కార్మికుల విద్యుత్ కేటగిరీని మార్చిన పాపం టీడీపీదేనన్నారు. ఈ అంశాన్ని తాను నగరికి విచ్చేసిన సమయంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. నేత కార్మికుల విద్యుత్ బిల్లులపై అదనపు చార్జీలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు. నేత కార్మికులు ఏయే ప్రాంతాల్లో ఉన్నారో గుర్తించి జీవో విడుదల చేస్తారని తెలిపారు. అనంతరం విద్యుత్ బిల్లులు తగ్గుతాయన్నారు. నిజం గడప దాటేలోపు అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తుందన్న సామెతగా ప్రతిపక్షాలు విద్యుత్ బిల్లుల అంశాన్ని రాజకీయం చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రూ.4.67 వేల కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తుచేశారు. ఏకాంబరకుప్పం సౌత్ సచివాలయ పరిధిలోనే రూ.23.89 కోట్ల మేర సంక్షేమం, రూ.5.33 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. నేత సామాజికవర్గమైన మొదలియార్ల నివాసిత ప్రాంతంలో సమావేశమంటే అది తన కుటుంబ కార్యక్రమంలా అనిపిస్తుందన్నారు. తన భర్త సెల్వమణి ఆ వర్గానికి చెందిన వారేనన్నారు. ఇక్కడున్న వారంతా తన కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం తానెప్పుడూ ముందుంటానన్నారు.

మంచి చేసిన వారిని గుర్తించండి

మంచి చేసిన వారిని గుర్తించుకోవాలని కోరారు. రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలో అన్న విషయాన్ని ఆమె తమిళంలో మాట్లాడి వివరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నాలుగేళ్లలో చేసిన అభివృద్ధిని తెలిపే బోర్డును ప్రదర్శించారు. కార్యక్రమంలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు వీకే శ్రీనివాసన్, బీడీభాస్కర్, భూపాలన్, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ దయానిధి, నాయకులు పురుషోత్తం, జైలాబ్దీన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ మేలు

నగరి : సీఎం జగనన్న పరిపాలనలో ప్రతి కుటుంబానికీ మేలు జరిగిందని మంత్రి ఆర్కేరోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎం.కొత్తూరులో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం చేపట్టారు. ఎంపీపీ భార్గవి, వైస్‌ఎంపీపీలు వెంకటలక్ష్మి, కన్నియప్ప, ఎంపీడీవో లీలామాధవి, సర్పంచ్ నరసింహులు, నాయకులు దామునాయుడు, డిల్లి, జగదీష్‌రెడ్డి, యేసు, నాగయ్యనాయుడు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే సీఎం జగనన్న ధ్యేయం

విజయపురం (నగరి) : రాష్ట్ర ప్రజల కోసం, అభివృద్ధి, సంక్షేమం కోసమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నా రని మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం జేకేసీ కార్యక్రమంలో భాగంగా విజయపురంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైస్ ఎంపీపీ బాలాజీ, కన్వీనర్ గోపీనాథ్, సర్పంచ్ మురళీధర్ రెడ్డి, జబమేరి, కోఆప్షన్ మెంబర్ రాజేంద్ర, ఎంపీటీసీ రాజ్‌గోపాల్, నాయకులు శివరాజు, సుబ్రమణ్యం, ప్రసన్న, సరస్వతి పాల్గొన్నారు.

జగనన్నే ఎందుకు కావాలంటే..?

నిండ్ర: ప్రజలకు చేసిన మేలును తెలియజేయడానికే ఏపీ జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ దీప తెలిపారు. మండలంలోని పాదిరి గ్రామంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. మండల కోఆప్షన్ సభ్యుడు అనీల్‌కుమార్, ఎంపీడీవో అరుణ, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వేణురాజు, నాయకులు వీరయ్య, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కోసం జగనే కావాలి

పుత్తూరు: సంక్షేమం, అభివృద్ధి కోసమని జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి ఆర్కే రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం సాయంత్రం పుత్తూరు మండలం కేబీఆర్‌పురంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.పరమేశ్వరస్వామి, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ విమల, వైస్ చైర్మన్ జయప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఎంఎల్‌వో దిలీప్‌మొదలి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బోర్డు ఏర్పాటు

పాలసముద్రం : మండలంలోని వెంగళరాజు కుప్పం గ్రామ సచివాలయంలో గురువారం ఎంపీడీవో విద్యావతి, సర్పంచ్ లిల్లీ, వైస్ ఎంపీపీ పుష్ప ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అన్బలగన్, ఈవోపీఆర్డీ రమేష్, పంచాయతీ కార్యదర్శి ఇందిర పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి

గంగాధర నెల్లూరు: సీఎం జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ అనిత తెలిపారు. మండలంలోని వేల్కూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. మాజీ సీడీసీఎంస్ చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, సర్పంచ్ లలిత, ఎంపీటీసీ రంజని, వైస్ ఎంపీపీ హరిబాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్, ఈవోపీఆర్డీ రాఘవేంద్ర రాజు, జెసీఎస్ కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, నాయకులు జయరాం,మోహన్ పాల్గొన్నారు.



జేకేసీ పత్రం అందజేస్తున్న రాంప్రసాద్‌రెడ్డి

పేదల సంక్షేమానికి జగనన్నే కావాలి

వెదురుకుప్పం : పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉండాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి తెలిపారు. తిరులయ్యపల్లి-1 సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సుకుమార్, ఎంపీటీసీ హరి, సర్పంచ్ భారతి, కో ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, సింగిల్‌విండో డైరెక్టర్ మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న హయాంలోనే రాష్ట్రం సుభిక్షం

కార్వేటినగరం: జగనన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు తెలిపారు. స్థానిక సచివాలయం-2లో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ ధనుంజయవర్మ ప్రారంభించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, జేసీఎస్ మండల కన్వీనర్ పురంధర్, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, ఎంపీటీసీ వెంకటేష్, పద్మనాభశెట్టి, చందురాజు, మోహనకుమారి, అంబిక, పట్టణ అధ్యక్షుడు శివప్రకాష్ మొదలి, రత్నంరెడ్డి, మురళీ పాల్గొన్నారు.

పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం): కలికిరి సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్‌రెడ్డి సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ హేమలతారెడ్డి, చిన్నకలికిరి సర్పంచ్ తంగవేలు, ఎంపీటీసీ పయ జీ, వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోహర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, ఎస్సీ సెల్ దాము, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ శివలింగం పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేద్దాం

పుత్తూరు: ప్రజా రంజక పరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని మంత్రి ఆర్కే రోజా పిలుపునిచ్చారు. ఆమె శుక్రవారం వడమాలపేట మండలం అప్పలాయగుంట సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సుబ్రమణ్యంరెడ్డి, యాదవేంద్రరెడ్డి, కిరణ్‌కుమార్, సురేష్‌రాజు, చంద్రారెడ్డి, లోకేష్‌రెడ్డి, శేషారెడ్డి, అయ్యప్పరెడ్డి, సుధీర్‌రెడ్డి, కమలమ్మ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

గంగాధర నెల్లూరు: స్థానిక బస్టాండ్ కూడలి సమీపంలో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం పాకాల మండలం మిట్ట గాధంకి గ్రామానికి చెందిన చెంగయ్య కుమారుడు నాగ భుషణం(38) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఎస్‌ఐ రామాంజనేయులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. అతను జీడీ నెల్లూరు బస్టాండ్ నుంచి పెట్రోల్ బంకు వైపు నడిచి వస్తూ అకస్మాత్తుగా కింద పడిపోయాడని స్థానికులు తెలిపారు. అతను టీటీడీ విజిలెన్స్ శాఖలో పనిచేస్తున్నాడని, నాలుగు నెలల క్రితం సస్పెండ్ అయినట్లు గుర్తించారు. అతని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



నగరి : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వేలూరు సీఎంసీలో చికిత్స పొందుతున్న తెరణి గ్రామానికి చెందిన మోహన్‌కుమార్‌కు రూ.3.2 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును శుక్రవారం మంత్రి ఆర్కే రోజా అందజేశారు. మోహన్‌కుమార్ మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. వైద్యానికి సాయం అందించాలని కుటుంబ సభ్యులు మంత్రి ఆర్కేరోజాను ఆశ్రయించారు. స్పందించిన మంత్రి సీఎం సహాయ నిధి నుంచి రూ.3.2 లక్షలు అందేలా చర్యలు తీసుకున్నారు. బాధితులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ

నిండ్ర: జిల్లా వ్యవసాయ సంచాలకులు మురళీకృష్ణ శుక్రవారం నిండ్ర మండలంలోని రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. నిండ్ర, ఇరుగువాయి కేంద్రాల్లో రైతులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. పంట నమోదు కార్యక్రమంపై ఆరా తీశారు. రైతులు సాగు చేసిన వరి పంటను పరిశీలించారు.

విద్యార్థులకు చెకుముకి పరీక్షలు

నగరి : మున్సిపాలిటీలోని జెడ్పీ హైస్కూళ్లలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పరీక్షలు నిర్వహించారు. హెచ్‌ఎం గీతాకుమారి మాట్లాడుతూ చెకుముకి పరీక్షలు 30న మండల స్థాయి, డిసెంబరు 17న జిల్లాస్థాయి, వచ్చే ఏడాది జనవరి 27, 28వ తేదీల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తారన్నారు.

అకౌంటెంట్స్‌కు అధిక ప్రాధాన్యం

పుత్తూరు: ప్రస్తుత సమాజంలో అకౌంటెంట్స్ (గణికులు)కు ప్రాధాన్యం పెరిగిందని స్థానిక ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కళాశాలలో శుక్రవారం అకౌంటింగ్ డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ నిర్వహించారు.

ఘనంగా మైనారిటీల సంక్షేమ దినోత్సవం

నగరి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మైనారిటీల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భాస్కర్‌రాజు మాట్లాడుతూ దేశంలో విద్యారంగానికి కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

వలంటీర్‌కు నివాళి

విజయపురం (నగరి) : విజయపురం దళితవాడకు చెందిన వలంటీర్ కిషోర్ (18) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గ్రామానికి చేరుకున్నారు. కిషోర్ మృతదేహం వద్ద నివాళులర్పించారు.

సరిహద్దులో ప్రత్యేక నిఘా

పాలసముద్రం : తమిళనాడు సరిహద్దులో అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా పెట్టాలని నగరి డీఎస్పీ రవికుమార్ ఆదేశించారు. ఆయన శుక్రవారం పాలసముద్రం పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట కార్వేటినగరం సీఐ సత్యబాబు, ఎస్‌ఆర్ పురం ఎస్‌ఐ షేక్‌షావల్లి, ఎస్‌ఐ ప్రసాద్ ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడికి తీవ్రగాయాలు

గంగాధర నెల్లూరు: మండలంలోని తిరువీధికుప్పం పంచాయతీ జూపల్లికి చెందిన కృష్ణారెడ్డి కుమారుడు దామోదరం (26) శుక్రవారం విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. అడవి పందుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలు తగలడంతోనే షాక్‌కు గురైనట్టు స్థానికులు తెలిపారు. అతన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

